మానసిక ఒత్తిడితోనే గుండె వ్యాధులు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

విద్యానగర్, సెప్టెంబర్ 29: పాశ్చాత్య దేశాల్లో 40 ఏళ్లు దాటిన వారిలో గుండె సంబంధ సమస్యలు వస్తుండగా మనదేశంలో మాత్రం 30 ఏళ్లకే గుండెపోటుకు గురవడం ఆందోళన కలిగిస్తున్నదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత పేర్కొన్నారు. వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హార్ట్ వాక్ నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్ నుంచి ఎస్సారార్ కళాశాల వరకు నిర్వహించిన హార్ట్ వాక్‌ను డీఎంహెచ్‌వో సుజాత ప్రారంభించగా, 1000 మంది వాక్‌లో పాల్గొన్నారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మనల్ని నడిపించే గుండె మనం నడవడం వల్ల ఆరోగ్యంగా ఉంటుందని.. అందు కోసం ప్రతిరోజూ అరగంట పాటు వాకింగ్ చేసి గుండెను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మెడికవర్ హాస్పిటల్ ప్రతి ఏటా హార్ట్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు. ఒకవైపు మానసిక ఒత్తిడి, మరోవైపు శారీరక శ్రమ లేకపోవడం.. దీనికి తోడు స్మార్ట్ ఫోన్ వాడకం, కల్తీ ఆహారం, ధూమపానం, మద్యపానం, వాతావరణ కాలుష్యం, బీపీ, షుగర్, నిద్రలేమి, రక్తంలో కొలెస్ట్రాల్‌తో గుండె జబ్బులకు గురవుతున్నారని వెల్లడించారు. అనంతరం కార్డియాలజిస్టులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ గుండె వ్యాధులు సంభవించే తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సపై అవగాహన కల్పించారు. హార్ట్ వాక్ అనంతరం ఎస్సారార్ కళాశాల మైదానంలో నిర్వహించిన జుంబా కార్యక్రమంలో వాక్‌లో పాల్గొన్నవారు వ్యాయామంతో పాటు నృత్యం చేశారు. మెడికల్ హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ నేతృత్వంలో జరిగిన హార్ట్ వాక్ కార్యక్రమంలో దవాఖాన వైద్యులు అనుష్ పబ్బ, నాగరాజు, విష్ణువర్ధన్, ఉపేందర్ రెడ్డి, వినయ్, వేణుగోపాల్, దిలీప్ రెడ్డి, రవిశంకర్, రవి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల సదస్సు విజయవంతం

వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి, వైద్యులు

విద్యానగర్, సెప్టెంబర్ 29: వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని స్థానిక రెనే హాస్పిటల్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కార్డియాలజీ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన ప్రాథమిక వైద్య పరీక్ష అయిన ఈసీజీపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సు విజయవంతంగా ముగిసింది. డాక్టర్ దినకర్, డాక్టర్ రాజా విజయేంద్ర రెడ్డి, డాక్టర్ మహ్మద్ యూసుఫ్ రఫీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ వైద్య సదస్సుకు మానకొండూర్ ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, వైద్య సదస్సుల ద్వారా వైద్యులు తమ విజ్ఞానాన్ని ఇంకా మెరుగు పరుచుకోవచ్చన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన రెనే కార్డియాలజీ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ, రెనే హాస్పిటల్‌లో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అన్ని రకాల గుండె జబ్బులకు వైద్యం అందించే అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉన్నాయని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య సదస్సుకు సుమారు 130 మంది వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిజీషియన్లు డాక్టర్ డీసీ తిరుపతి రావు, డాక్టర్ రఘురామన్, సీనియర్ పిల్లల వైద్య నిపుణులు ఎన్ లక్ష్మణ్, రమ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రాచారి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ లతిష్ రెడ్డి, డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, రెనే హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 29: గ్రామీణ ప్రాంత పాడి రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని ప్రియ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి కిషన్‌రావు, డైరెక్టర్లు రామ్మోహన్‌రావు, సునీల్‌రావు పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 2005లో తిమ్మాపూర్ మండలంలో బొంత దామోదర్‌రావు డెయిరీ స్థాపించినట్లు తెలిపారు. 20 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో డెయిరీకి అండగా ఉంటున్న పాడి రైతులు, వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు. డెయిరీ పేరిట విద్యాసంస్థలను నెలకొల్పడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 29 : ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతోపాటు వారికి ప్రయోజనాలు కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతతో కృషి చేస్తున్నదని, దానికి అనుగుణంగా చర్యలు చేపడుతున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు టీఆర్‌టీఎఫ్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు శుంకిశెల ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జరుగగా, ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి పాల్గొన్నారు.

అభ్యర్థులకు న్యాయం చేయాలని పీఆర్టీయూ వినతి

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 29 : డీఎస్సీ 2008లో ఎంపికై కాంట్రాక్ట్ పోస్టుల్లో నష్టపోయిన జిల్లాలోని అభ్యర్థులకు న్యాయం చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండల ఆనందం జిల్లా విద్యాధికారిని ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో కాంట్రాక్ట్ పోస్టులకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ప్రకటించిన 186 మంది అభ్యర్థుల జాబితాలో గతంలో ఎంపికైన 13 మంది పేర్లు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

నేడు మానసిక వికలాంగుల పాఠశాల వార్షికోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 29: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల మానసిక వికలాంగుల పాఠశాల 35వార్షికోత్సవం పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్, సీపీఐ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పాఠశాల ఆవరణలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. 35 ఏండ్ల క్రితం స్వాతంత్ర్య సమరయోధులు ట్రస్ట్ ఏర్పాటు చేసి, మానసిక వికలాంగుల పిల్లలకు తోడ్పాటునందించాలని ఈ పాఠశాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అనంతరం ఎల్ఎండీలో ప్రభుత్వ భూమిలో పక్కా భవనం నిర్మించి 130మంది పిల్లలకు ఉచిత సేవ చేస్తున్నామన్నారు. ప్రభుత్వాలు సహకరించకున్నా విరాళాలతో నిర్వహిస్తున్నామన్నారు. ఏటా పాఠశాలకు కావాల్సిన రూ.80లక్షల నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా కేవలం రూ.16లక్షలు మంజూరు చేసి చేతులు దులుపుకొన్నదని విమర్శించారు.

నేడు మంత్రులు రాక

పాఠశాల వార్షికోత్సవానికి రాష్ట్ర మంత్రులు ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు హాజరు కానున్నట్లు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ భారం, పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివరించానని.. అధికారులతో నివేదిక తెప్పించుకున్నారని, ఆదుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. వార్షికోత్సవానికి విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సముద్రాల జనార్దన్, గాజుల భగవాన్, జాప వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

వింధ్యావాలీలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న వింధ్యావాలీ విద్యార్థినులు

కొత్తపల్లి, సెప్టెంబర్ 29 : స్థానిక మెహర్‌నగర్‌లోని వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు ఆదివారం పండుగలా జరిగాయి. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు మాట్లాడుతూ, సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి. ప్రశాంత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారమితలో అలరించిన దసరా కార్నివాల్

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 29 : జిల్లా కేంద్రంలోని పారమిత ఎక్స్ ప్లోరికా పాఠశాల దసరా కార్నివాల్ మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించారు. అలాగే విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, ప్రాచీ, వినోదరావు, వీయూఎం ప్రసాద్, రమణ, హనుమంతరావు, హెచ్ఎం శర్మిష్ఠ బసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు సన్మానం

గంగాధర, సెప్టెంబర్ 29: గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డిని మండల యూత్ నాయకులు ఆదివారం కరిక్యాలలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్‌పర్సన్‌గా నియామకమైన సందర్భంగా శాలువాలతో సన్మానించి అభినందించారు. ఇక్కడ నాయకులు తమ్మిశెట్టి శ్రీనివాస్, దోర్నాల మహేందర్‌రెడ్డి, పొన్నం మధు, గుర్రం శ్రీధర్, కొత్తపల్లి శ్రీనివాస్, తమ్మిశెట్టి రాజు తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ మండల కార్యవర్గం

చిగురుమామిడి, సెప్టెంబర్ 29: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఆకవరం మఠం శివప్రసాద్, కార్యదర్శిగా కనపర్తి సత్యం, ఉపాధ్యక్షులుగా కోమటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బేతి రాజిరెడ్డి, కోశాధికారిగా బొల్లి ఐలయ్య, ఎల్సీఐఎఫ్ చైర్మన్‌గా జంగా వెంకటరమణారెడ్డి, సర్వీస్ కోఆర్డినేటర్‌గా ఏలేటి రవీందర్ రెడ్డి, మెంబర్‌షిప్ చైర్మన్‌గా కంది తిరుపతి రెడ్డి, జాయింట్ కార్యదర్శిగా రిటైర్డ్ ఆర్డీవో తాటిపల్లి ఈశ్వరయ్య, మార్కెటింగ్ చైర్మన్లుగా జీ చంద్రశేఖర్, పొన్నం శ్రీనివాస్, చిట్టిమల్ల రవీందర్, డైరెక్టర్లుగా చాడ శ్రీధర్ రెడ్డి, చిట్టిమల్ల శ్రీనివాస్, పెసరి రాజేశం, చీల మల్లారెడ్డి, కె. వెంకటరమణ, పోగుల అంజిరెడ్డి, తేరాల అమర్, ఆకవరం సాయిచరణ్, సతీశ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు, ఫస్ట్ వైస్ గవర్నర్ మోర భద్రేశం, సింహరాజు, కోదండరాం పాల్గొన్నారు.

నూతన కమిటీ

శంకరపట్నం, సెప్టెంబర్ 29: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల నూతన కమిటీని ఆదివారం మొలంగూర్ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఎల్కపెల్లి సుధీర్, గౌరవాధ్యక్షులుగా బొంగోని అభిలాష్‌గౌడ్, ఎల్కపెల్లి మధుకర్, ఉపాధ్యక్షుడిగా బామండ్లపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శిగా గరిగ రంజిత్‌కుమార్, సహాయ కార్యదర్శిగా దేవునూరి మల్లేశ్, కోశాధికారిగా కనకం మహేశ్, కార్యవర్గ సభ్యులుగా గొర్ల అనిల్, ఎల్కపెల్లి కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జే మహేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి దేవునూరి కిష్టయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు ఎం బాపయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం మహేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే సతీశ్, రాష్ట్ర కార్యదర్శి కొమురయ్య, నాయకులు బాపు, సంపత్, కిష్టయ్య, కాంత, పారునంది, జలపతి, చంద్రమౌళి, అర్జున్, కుమారస్వామి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, సెప్టెంబర్ 29: నగరంలో లైన్ మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గౌతమి నగర్, వినాయక నగర్, కట్టరాంపూర్, తిరుమల్ నగర్, అంబేద్కర్ స్టేడియం నుంచి డ్యాంకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని కరీంనగర్ టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలో టవర్ లైన్ పనులు చేపడుతున్నందున సోమవారం మధ్యాహ్నం 12నుంచి సాయంత్రం 4గంటల వరకు నగునూరు, ఆర్నకొండ, రుక్మాపూర్, కాట్నపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని కరీంనగర్ రూరల్ ఏడీఈ కే రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 29: నగునూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద ఫ్లోరెట్స్ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు 120 మంది పిల్లలకు పరీక్షలు చేసి, జ్వర పీడితులకు మందులు, అందించారు.

యువత శ్రమదానం

శంకరపట్నం, సెప్టెంబర్ 29: కేశవపట్నం గ్రామంలో ఆదివారం యువకులు శ్రమదానం చేశారు. గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో దసరా సెలవుల్లో నందన్ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించనుండగా, మైదానాన్ని మొరం పోసి చదును చేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఆధ్వర్యంలో పాఠశాల మైదానంలో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలు చెత్తా చెదారాన్ని తొలగించగా, గ్రామానికి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో శ్రమదానంలో పాల్గొన్నారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, ఈజీఎస్ ఎఫ్ఏ పద్మ ఉన్నారు.

మున్నూరుకాపు పటేల్ సంఘం నూతన కార్యవర్గం

హౌసింగ్‌బోర్డుకాలనీ, సెప్టెంబర్ 29: స్థానిక హౌసింగ్‌బోర్డుకాలనీ మున్నూరుకాపు పటేల్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నలువాల రాజేందర్ పటేల్, కార్యదర్శిగా తోట రాజేందర్ పటేల్, ఉపాధ్యక్షుడిగా మాణిక్యారావు లక్ష్మీనారాయణ పటేల్, కోశాధికారిగా గుండ సతీశ్ పటేల్, సంయుక్త కార్యదర్శిగా కొనగాలి నర్సింగ్ పటేల్, గౌరవాధ్యక్షుడిగా ఆకుల ప్రకాశ్, ముఖ్య సలహాదారులుగా ఆకుల సుదర్శన్, దుండిగాల మధు, సభ్యులుగా చల్ల జనార్దన్, గుర్రాల శ్రీనివాస్, నర్మాల పరంధాములు, కోల శ్రీనివాస్, జేవీ రమణ ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణాధ్యక్షుడు నలువాల రవీందర్ పటేల్ హాజరుకాగా, కాలనీ కుల పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్

కొత్తపల్లి, సెప్టెంబర్ 29 : నగరంలోని సెయింట్ అల్ఫోన్స్ హైస్కూల్‌లో కరాటే విద్యార్థులకు ఆదివారం తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ బెల్ట్ టెస్ట్‌లో సుమారు 130 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ చూపిన వారికి పలు విభాగాల్లో బెల్ట్‌లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో బొంతుపల్లి వాసులు

వీణవంక, సెప్టెంబర్ 29: బొంతుపల్లి గ్రామానికి చెందిన శ్రీవారి భక్తులు తిరుమల వేంకటేశ్వర స్వామివారి సేవలో పాల్గొంటున్నారు. ఈ నెల 3 నుంచి అక్టోబర్ 1 వరకు స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు సేవలందించడానికి గ్రామం నుంచి 24మంది తిరుపతికి వెళ్లినట్లు మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్‌రెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక, సెప్టెంబర్ 29: మండలంలోని మానేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వీణవంక జడ్పీ హెచ్ఎస్ వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ తిరుపతి ఆదివారం తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు కోర్కళ్ గ్రామానికి చెందిన సంపంగి రాములు, నర్సింహులపల్లి గ్రామానికి చెందిన సుద్దాల దేవుడుపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

ఆలయాల నిర్మాణానికి విరాళాల వెల్లువ

రామడుగు, సెప్టెంబర్ 29 : గోపాల్‌రావుపేటలో హనుమాన్, ఊరి పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి శనివారం ఒక్కరోజే సుమారు రూ.3లక్షల 75వేలు సమకూరగా, ఆదివారం లక్షకు పైగా వచ్చాయని ఆలయాల పునర్నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి మల్లేశం రమాదేవి దంపతులు రూ.25,555, శ్రీలక్ష్మి సూపర్ మార్కెట్ యజమాని రూ.22,222, ఎన్నం అంజయ్య రూ.15,116, మహాలక్ష్మి సూపర్ మార్కెట్ రూ.11,111, లక్ష్మీగణపతి సూపర్ మార్కెట్ యాజమాన్యం రూ.15,555, కొలిపాక పుష్ప, భూమయ్య దంపతులు రూ.15,555 విరాళాలు అందించారని వెల్లడించారు.

హన్మాజీపల్లిలో చోరీ

గన్నేరువరం, సెప్టెంబర్ 29: మండలంలోని హన్మాజీపల్లె గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పరశురాములు గత నెలలో చనిపోవడంతో ఆయన భార్య సంపతి మమత, ఇల్లు వదిలి అదే గ్రామంలోని తల్లిగారి ఇంట్లో ఉంటున్నది. అప్పుడప్పుడు తన ఇంటికి వెళ్లి పరిశీలించి వస్తున్నది. ఈ క్రమంలో శనివారం సైతం వెళ్లిన ఆమె, తిరిగి వస్తూ ఇంటికి ఉన్న ఆటోమేటిక్ తాళం వేయగా లాక్ అవకపోవడంతో అనుమానం వచ్చి లోనికి వెళ్లి బీరువాను పరిశీలించింది. అందులో ఉండాల్సిన ఐదు గ్రాముల బంగారు ఆభరణాలు, 22 తులాల వెండి వస్తువులు, నగదు 50 వేల రూపాయలు కనిపించకుండా పోయాయని మమత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

కారు బోల్తా: ఇద్దరికి గాయాలు

శంకరపట్నం, సెప్టెంబర్ 29: ఆముదాలపల్లిలో కారు బోల్తా పడిన ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన గడ్డం కుమారస్వామి, చిమ్మని అనుదీప్ అనే ఇద్దరు యువకులు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కారులో కేశవపట్నం వైపు వస్తుండగా, ఆముదాలపల్లి విద్యుత్ స్టేషన్ వద్ద అదుపు తప్పి కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కాగా, వారిని కుటుంబ సభ్యులు 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ఆర్థిక సాయం అందజేత

గంగాధర, సెప్టెంబర్ 29: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన తడిగొప్పుల రమేశ్ అనారోగ్యంతో మృతి చెందగా, విషయాన్ని స్థానిక బీజేపీ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కేంద్ర మంత్రి రూ. 10 వేలు పంపించగా, ఆదివారం బాధిత కుటుంబానికి మండల బీజేపీ నాయకులు అందజేశారు. అలాగే ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుండారపు సంపత్ బియ్యం అందజేశారు. ఇక్కడ నాయకులు సర్పు శ్రీనివాస్, తడిగొప్పుల శంకరయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీకి సన్మానం

గన్నేరువరం,సెప్టెంబర్ 29: మండలకేంద్రానికి చెందిన బుర్ర మలేశం గౌడ్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్‌లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ జగదీశ్ శాలువాతో సత్కరించి అభినందించారు.

బాధిత కుటుంబానికి చేయూత

గన్నేరువరం, సెప్టెంబర్ 29: మండల కేంద్రానికి చెందిన న్యాత రాజకుమార్ ఇటీవల మృతిచెందగా, అతడితో పాటు చదువుకున్న మిత్రులు ఆదివారం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు రూ.5 వేల నగదును అందజేశారు. ఇక్కడ ఐలయ్య, అంజయ్య, తిరుపతి, రమేశ్, లక్ష్మణ్, శేఖర్, ప్రభాకర్, ఐలయ్య, రాజ్ కుమార్, రాము, సునంద్, మురళి, మనోహర్ ఉన్నారు.

రామడుగు: కురిక్యాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గుండి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

కమాన్‌చౌరస్తా/ వీణవంక/ రామడుగు, సెప్టెంబర్ 29: జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. రామడుగు మండలం గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1981-82 బ్యాచ్ విద్యార్థులు గంగాధర మండలం కురిక్యాలలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. సుమారు 43 సంవత్సరాల తర్వాత ఒక్కచోట కలుసుకున్న సుమారు 21 మంది పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అలాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ డివిజన్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-1991 బ్యాచ్, వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1986-87 బ్యాచ్ విద్యార్థులు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి, పాదాభివందనం చేశారు.

మతాలకు అతీతంగా మానవత్వం పరిమళించాలి

మాట్లాడుతున్న రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు

రామడుగు, సెప్టెంబర్ 29: సర్వ మతాలకు అతీతంగా ప్రతి మనిషిలో మానవత్వం పరిమళించాలని రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైశ్యభవన్‌లో ఆదివారం జల్సా సీరతున్ నబీ జమైతుల్ హుఫాజ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో తమమ్ హజ్రాత్ సే శిక్రాత్ కి గుజారిష్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, భారతదేశం సర్వ మతాలకు నిలయమని, మనమంతా ఐక్యంగా ఉంటూ దేశ ప్రగతిలో భాగస